# స్వేచ్ఛ!!

రచన : యస్. భవాని రాజ్ బి.ఎ.



(రచయిత్రి)

అనాదిగా స్త్రీ స్వేచ్ఛావాయువులు పీల్చడం కోసం అర్రులు చాస్తూనేవుంది. శతాబ్దాలుగడిచాయికానీ సమాజం మార లేదు. సమాజమంటే తాము, తమచుట్టూవున్న జనమేగా, సమాజంలో మార్పురావాలంటే మనుషుల దృక్పథంలో మార్పురావాలి. వారి ఆలోచనా తీరుమారాలి అంతవరకూ మార్పురాని సమాజంలో మార్పుకోసం ప్రయత్నించడం అవివేకమేమో! స్త్రీకి స్వేచ్ఛ అవసరంలేదన్నారు ఒకప్పుడు. కానీ స్వేచ్ఛ ఇచ్చామంటూనే సంకెళ్ళలో బంధిస్తున్నారు. ఈనాడు స్త్రీ ఆదిదేవతంటారు. ఆమెని గౌరవించడం మన కర్తవ్యమని ఉపన్యసిస్తారు. ఆ ఉపన్యాసాల వెనుక ఆచరణ శూన్యం. స్త్రీప్రేమకు విలువకట్టలేము అంటారు వెలకడు తూనే వున్నారు. ఒక మహిళ తనకు అన్యాయం జరిగితే దాన్ని ప్రతిఘటిస్తే బరితెగించింది అంటారు. అదే పనిని పదిమంది కలసిచేస్తే సామూహిక ప్రతిఘటన అంటారు. అక్రమాల పై తిరుగుబాటు అని చాటులేరు. ఏమార్పుకైనా అందరి తోడ్పాటు వుండాలి. అదిలేకేగా తన క్రతువు ఇలా తయారైంది నిట్టూరుస్తూ అనుకొన్నది పావని. సాహిత్యాభి లాష కల్గిన తన చిన్నారిబాబుకి శరత్‌చంద్ర అనిపేరు పెట్టి ప్రాణంగా పెంచుకొంది ఎందుకు? వాడిని మహాస్నితుగా తయారుచేయాలని. కానీవాడు...వాడు...రాత్రి.

O O O

అమ్మా! నీతో ఓవిషయం మాట్లాడాలి నెమ్మదిగా అన్నాడు శరత్‌చంద్ర. ఐదునిమిషాలు గడచినా ఏమి వలక్కుండా మౌనంగా వుండిపోయ్యాడు.

ఏమిటో మాట్లాడాలని అలావూర్కుండిపోతే విషయమేమిటో నాకెలా తెలుస్తుందిరా?

అదేనమ్మ ఎలా...ఎలాచెప్పాలో అర్థంకావడం లేదు తడబాటుగా అన్నాడు,

నాదగ్గర మొహమాటమా! చిన్నపిల్లాడిలా ప్రవర్తించడమా బాగాలేదు శరత్.

మరి మరి నీగురించే నమ్మా! నాఆలోచనంతా.

నాగురించా! నాగురించి నువ్వు ఆలోచించాల్సిందేముందిరా!

అదికాదమ్మా! నీప్రవర్తన. నీప్రవర్తన నాకు గిట్టడం లేదు.

నాప్రవర్తనా! అయోమయంగా అడిగింది పావని,

అవునమ్మా! ఇంతకాలం టౌనులో ఓమూలకాపురం వున్నాం. అక్కడ మనపద్ధతులు ఎలావున్నా ఎవ్వరూ పట్టించుకోరు. కానీ కానీ ఇది పల్లెటూరమ్మా!

ఏవిషయం గూర్చినువ్వు మాట్లాడుతున్నావో అర్థం కావడంలేదునాకు, ఏవిషయంలో నాప్రవర్తన సరిగా లేదో చెప్పు బాధగా అడిగింది పావని.

ఆడది అన్న తర్వాత అన్నిటికీ ఓర్పుకల్గి వుండాలమ్మ. నాన్న బ్రతికివున్నా తాళి, మెట్టెలుతీసేసావు. కానీ పూలు, బొట్టుపెట్టుకొంటున్నావు, గాజులేసుకొంటున్నావు. నీ అలంకరణచూస్తుంటే ముత్తయిదువవో లేక విధవరాలివో అర్థం కాకుండావుంది. నీవేషాన్ని చూసి అందరూ నన్ను ఎగతాళి చేస్తున్నారు. ఈ సమాజంలో బ్రతకాలంటే మెడలో పసుపుతాడుండాలి.

ఒరేయ్ శరత్! ఏమిట్రా నువ్వు మాట్లాడేది?

నేనుఅన్నదాంట్లో తప్పేముంది చెప్పమ్మా! నీకు పెళ్ళి కాకుండానే పుట్టానటనేను. వీరినోళ్ళను మూయించాలంటే పసుపుతాడు మెడలో వేసుకోక తప్పదు, మనం కలసి వుండాలంటే ఈ ఏర్పాటు జరగాలి.

తానుచెప్పాల్సింది చెప్పేసినట్లుగా వెళ్ళిపొయ్యాడు శరత్.

అంటే శరత్ చెప్పినట్లు తాను చెయ్యలేకపోతే ఈ యింట్లో నుంచివెళ్ళిపోవాలేమో! వెళ్ళిపోవాలేమో ఏమిటి? వెళ్ళకతప్పదు, అని శరత్ అంతస్పష్టంగా చెప్తే అచేతనుగా నిలబడిన మనసు గతంలోకి జారిపోయింది.

o o o

కవితా! రాజుబావ రెండురోజల నుంచి కనిపించడంలేదు. ఏమైపొయ్యాడో తెలీడంలేదు. ఏడుపుగొంతులో అంది పావని.

కొన్నిజీవితాలు కష్టాలు అనుభవించడానికే అంకితమైపోతాయి పావనీ, అందులోరాజు ఒకడు.

కవితా! బావకి ఏదైనా జరిగితే!

పావనీ! డబ్బుతో దేన్నయినా కొనగలం కానీ అనురాగాన్ని, ఆప్యాయతను చవిచూపలేదే. కేవలం 'మనీ' లేదని మీ బావను మనిషిగా చూడకుండా అవమానించాడు మీనాన్న. చిన్నతనం నుంచి నిన్ను రాజుభార్యగా అందరూ ముద్రవేసారు. కానీ కానీ నడమంత్రపుసిరి మీనాన్నను మార్చింది. రాజు జీవితానికి సమాధి కడుతున్నారే మీరంతా కలిసి.

కవితా! ప్లీజ్ స్టాపిట్ గట్టిగా అరచింది పావని.

ఎందుకే అంతకోపం? మీనాన్నకు డబ్బుపిచ్చి కానీ కానీ మధ్యలో చూస్తూ నువ్వెందు కూర్చున్నావే. నేను బావనే చేసుకొంటానని ఎందుకు ఎందుకు చెప్పలేదు. ఈ పిరికితనమే జీవితాన్ని అంధకారంలోకి నెడుతుంది.

కవీ! నన్ను అర్థంచేసుకోవే!

ఏమిటే ఇంకానిన్ను అర్థం చేసుకొనేది. రాజునుకాదని నీకు వేరేపెళ్ళిసంబంధం కుదిరిస్తే నువ్వు, నువ్వు ఈ పెళ్ళికి ఎలా అంగీకరించావే! ఆమాత్రం ఎదురించలేవా! నీపెళ్ళి విషయంలో నీకు నచ్చినవాడిని నిర్ణయించుకొనే స్వేచ్ఛ నీకు లేదా! ఎందుకే అడుగడుగునా అందరికి భయపడి నీబ్రతుకును నాశనం చేసుకొంటావు.

With best compliments from :





Phone : 24010
9, K. N. P. Colony,
Dharapuram Road,
TIRUPUR-638 608.

కవితా! అలామాట్లాడకే నేను భరించలేను.

నామాటల్ని నువ్వు భరించలేవు కానీ, కానీ నువ్వువేరే అతనిని పెళ్ళిచేసుకొంటున్నావని తెలిసి రాజు ఈ నిజాన్ని భరించాలికదూ! పావనీ! పెద్దల నిర్ణయానికి కట్టుబడి ఓ చల్లని నీడను నువ్వు పోగొట్టుకొంటున్నావ్. అంతేకాదే అతనిగుండెల్లో అరని చిచ్చును రేపుతున్నావు. ఒకవేళ మీ బావకి ఏదైనా జరిగితే నువ్వే, నువ్వే కారకురాలివి.

కవితా!

ఛ, నువ్వింత కఠినురాలువి అనుకోలేదు. ఎల్లుండి పెళ్ళిపీటల మీద నిశ్చింతగా కూర్చో, కానీ, కాని పావనీ ఆపెళ్ళి పీటలు రాజు జీవితాన్ని బలితీసుకొంటున్న వధ్య స్థానంలాంటి వని గుర్తుంచుకో. చదువుకోను స్వేచ్ఛలేదు,



పెళ్ళి చేసుకొనేవాడిని నిర్ణయించుకొనే స్వాతంత్ర్యంలేదు. ఎందుకు, ఎందుకు? ఈ బ్రతుకునీకు ఇంతకాలం భారతీయు లందరికీ స్వాతంత్ర్యం వచ్చింది అనుకొన్నాను. కానీ పావనీ ఇప్పుడు తెలుస్తున్నదే ఆడదానికి నోరువిప్పే స్వేచ్ఛకూడా లేదని. వెళ్ళిపోవె వెన్ను పావని కళ్ళలో నిర్మలతే నీకు కావాలి. కన్నవారికి భయపడి తన బ్రతుక్కుసు బలిపెట్టు కొంటున్న అవివేకురాలుకాదు నా పావని.

O O O

ఏమిత్రా మధు మరలా కొత్తపెళ్ళి కొడుకయ్యావు?

వ్యాపారంలో బాగానష్టంవచ్చిందిరా! అందుకే జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలంటే రెండోపెళ్ళి చేసుకోక తప్పదు అనుకొన్నాను, చేసుకొన్నాను. యాభైవేలు నాచేతి కొచ్చాయి.

మధూ! రెండు పడవలలో కాళ్ళుపెట్టి ప్రయాణం చెయ్యడం ఎప్పటికైనా ప్రమాదమే. నాకెప్పుడో ఆవిషయం తెలుసోయ్. డబ్బుకోసం పావనిని చేసుకొన్నాను. ఆ అవ సరం తీరింది వదిలేస్తాను.

అదేమిత్రా! మధ్యలో పావని అన్యాయమైపోదా! అయినా పెద్దవాళ్ళు వూర్కొంటారా! నిన్ను రచ్చకీడ్చరు.

ఇలాంటి గొడవలు వస్తాయని ముందుగానే వూహించాను కాబట్టే గుడిలో పెళ్ళిజరిపించాను. పావని నాన్నకి తప్ప ఈ పెళ్ళి ఎవ్వరికి ఇష్టంలేదట. అందుకే ఆయన తప్పఎవ్వరూ పెళ్ళికి రాలేదు. పూజారి మనవాడే. సాక్ష్యమే లేదుగా పెళ్ళి అయినట్టు. కాదుకూడదు అంటే వుందిగా కిరోసిన డబ్బా.

ఒరేయ్ మధూ! చాలా అన్యాయంగా మాట్లాడుతున్నా వురా! కాసుకోసం మొదటి భార్యను పుట్టింటికి పంపావు. ఆమెవెళ్లిన మరునాడే పెళ్లిచేసుకొని మరో బిడ్డకి తండ్రివి

(37వ తరువాయి)

ఎంతసేపూ సమాజాన్ని దూషించాలని చూసావేగాని, సమాజ శ్రేయస్సుకు మార్గం ఆలోచించావా ఈ సమా జంలో ఉంటూ వెన్నుపోటు పొడవడుతున్న మాట... ఇంకాచెప్పుకు పోతున్నాడు హరి.

సరిగ్గా అదే సమయంలో -

వీరిద్దరి సంభాషణనూ మొదటి నుంచీ వింటున్న ఇద్దరు కానిస్టేబుల్స్ వీళ్ళ వద్దకు వచ్చారు.

ఇద్దరూ ఒకేసారి కంగారు పడ్డారు. ఒకేసారి కాని స్టేబుల్స్ ప్రత్యక్షంకావటంతో -

'ఉగ్రవాదులు, విప్లవకారులు ఎక్కడో పంజాబ్‌లోనే ఉన్నారనుకున్నాం. ఇక్కడే ఉన్నారన్నమాట. ఈ సమా జానికి చీడపురుగులు ఎవరోకాదు మీరేంనడవండి స్టేషన్‌కి' లాఠీనిగాలిలో ఊపుతూ అన్నాడు మొదటి కానిస్టేబుల్,

'ఇలాంటి విప్లవ కారుల్ని పట్టడంవల్ల మనకు ప్రమో షన్ వచ్చే అవకాశం ఉంది' రెండో కానిస్టేబుల్ అశగా అన్నాడు.

'విప్లవ కారులం కాదయ్యాబాబు రేపటి నాటకానికి రిహార్స్ చేస్తున్నాం' కంగారుపడిపోతూ చెప్పారు.

'పొద్దుటే ఎవరి మొహం చూసామొ ఏమిటో ఒక కేసూ తగలటం లేదు' తెగబాధపడిపోతూ వెళ్ళిపోయారు పాపం కానిస్టేబుల్స్.

కాబోతున్నావు. లీల వస్తుంది కాబట్టి పావనిని పంపేస్తున్నావు. ఈ పద్ధతి ఏం బాగలేదురా !

డబ్బుకోసం నేను ఏమైనా చేస్తాను. అందుకు మా పెద్దలు సపోర్టు నాకు బలంగా వుంది. జీవితాన్ని ఎంజాయ్ చేస్తాను, సుఖాల్ని కొనుక్కొంటాను.

కాఫీ కప్పుతో రూములోకి రాబోతున్న పావని వారి మాటలు వింటూ అక్కడే ఆగిపోయింది. తనకి తెలీకుండానే కళ్ళనుంచి అశ్రు బిందువులు రాలిపోతున్నాయి. శరీర మంతా చెమటలో తడిసిపోయింది. ఆయాసంతో ఆమె గుండెలు ఎగసెగసీ పడుతున్నాయి. ఆలోచనా తరంగాలు ఆమెలో చెలరేగాయి.

డబ్బుకోసం వీళ్ళు తనను కోడలిగా చేసుకొన్నారు. డబ్బును చూసే కన్నతండ్రి ఈ పెళ్ళిచేసాడు. ధనదాహంతో రెండు కుటుంబాల మధ్య సాగిన సమరంలో తానో పావు అయింది. తనను ఒక బలిపశువుగా తయారుచేసింది ఈ లోకం. ధ–లోకం కోసం రాజును దూరం చేసుకోవడం పెద్ద పొరపాటని అప్పుడు గ్రహించింది. పావని ఏం చెయ్యాలి? ఎక్కడికెళ్ళాలి? జవాబు దొరకని ప్రశ్నలవి.

O O O

నాన్నా! నేను...నేను ఆయనదగ్గరకు వెళ్ళను.


అదెలా కుదురుతుంది పావనీ? ఆడదన్న తర్వాత అణుకువ కల్గివుండాలి. ఇలా ఇంట్లో చెప్పకుండా బరితెగించి వచ్చెయ్యడమేనా! అలావచ్చే ముందు పరువు ప్రతిష్టలను గూర్చి ఆలోచించాలి! తీవ్రంగా వుంది పావనినాన్న కంఠం.

ప్రాణాలు తియ్యను సిద్ధపడ్డవారి దగ్గర ఎలావుండను? తడిగుడ్డతో గొంతులుకోసే రకాలని తెలిసి అక్కడకు ఎలా వెళ్ళను? ఈసారి నేను వెళ్తే చూడను నాశవం కూడా మిగల్చరు.

చావైనా బ్రతుకైనా అత్తగారింటిలోనే తేల్చుకోవాలి తీరగా నిన్ను పోషించువాళ్ళు ఎవ్వరూ లేరిక్కడ? కటువుగా చెప్పింది పెద్దవదిన.

వదినా! సాటి ఆడదనే జాలికూడా లేకుండా దారుణంగా ఎలా మాట్లాడగల్గావు? నా పరిస్థితి నీకు వస్తే...

(4)




నీలాగా బరి తెగించలేము మేము. వెళ్ళెళ్ళు కఠినంగా ఛీత్కరించింది చిన్నొదిన.

మనిషిప్రాణాలు పొయ్యే సమయంలో కూడా పరువు ప్రతిష్టలకు ప్రాముఖ్యతనిచ్చే లోకమిది. తనకోసం కాక పోయినా పుట్టబోయేబిడ్డకోసం తను జీవించాలి దృఢంగా నిశ్చయించుకొంది. అప్పుడు తెలిసింది పావనికి స్త్రీకి చదువు ఎందుకుండాలో. ఆర్థిక స్వాతంత్ర్యం ఎప్పుడు కావాలో. స్కూలు కెళ్ళేటప్పుడు పంతంగా నేర్చుకొన్న టైలరింగ్ పావనికి ఆధారమయింది.

O O O

ఆలోచనలు వీడి వాస్తవప్రపంచంలోకి వచ్చింది పావని.

ఎన్నికష్టాలు పడి శరత్‌ను చదివించింది కానీ...కానీ వాడుకూడా సగటుమగాడిలా ప్రవర్తిస్తున్నాడు నిట్టూరుస్తూ అనుకొంది ఆమె.

నోరు పెదిపే స్వాతంత్ర్యం ఇవ్వకుండా తననో పంజరంలో చిలకను చేసి పెళ్ళిచేసింది ఓ మగాడు!

డబ్బుకోసం, డబ్బుతో సుఖాన్ని కొనవచ్చు అని తనను బలి పశువులా తయారుచేసింది ఓ మగాడు.

డబ్బుకోసం తనమెడలో పసుపుతాడు పేరుతో ఉరితాడు బిగించింది ఓ మగాడు.

కన్నమమకారంతో ఎన్నో నష్టాలను భరించి, కష్టాలను అధిగమించి శరత్‌ను పెద్దచేస్తే ఓ బ్రాహ్మడు కట్టిన పసుపు తాడుకి విలువనిస్తున్నది ఓ మగాడు.

పసుపుతాడు తెంచింది అంటారే కానీ ఆ రోగ్ చేసిన

పనిని ఒక్కడూ విమర్శించడు. ఎందుకంటే అతనో మగాడు.

చదువు మానుకోమంటే మానాలి. పెళ్ళిచేస్తే చేసుకోవాలి వద్దంటే మానాలి. అగ్గిలో దూకమంటే దూకాలి. ఎందుకంటే ఆడదై పుట్టింది కాబట్టి. ఆడదానికీ ఓ మనసుంటుందని ఎందుకనుకోరు. వ్యక్తిత్వం లేని మనిషికాదే! తానీ లోకం కోసం తాళి వుంచుకోవాలి, ఆ భర్త ఎలాంటి వాడైనా! కాని తిండిలేక తాను వీధిన పడిన రోజున ఈ లోకం ఆదుకొందా! విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకొన్న కుళ్ళు ప్రపంచానికి ఎందుకు...ఎందుకు భయపడాలి?

ఆడది ఫుట్ బాల్ కాదే! ప్రతి వ్యక్తీ కాళ్ళతో తన్నడానికి వారి యిష్టం వచ్చినట్లు ఎగరేయడానికి.

తంతిరీగల్లా ముసురుతున్న జ్ఞాపకాలను పక్కకుతోస్తూ తల ఎత్తిన పావనికి ఎదురుగా ఓ దృశ్యం కనపడింది.

మూడుకుక్కలు అన్నం కోసం పోట్లాడుకొంటున్నాయి. కోరికలు తీర్చుకోను, ఒకనాడు దానిచుట్టూ తిరిగిన మగకుక్క ఆడకుక్కను తరిమి కొడుతున్నది ఈనాడు. క్రిందటి సంవత్సరం ఆడకుక్క గర్భాన్ని చీల్చుకు పుట్టిన మరో మగకుక్క తల్లి పైకి వెళ్తూ గొడవ చేస్తున్నది. మగాడికి, జంతువులకు తేడా ఏముంది? అంతా ఒకేలా ప్రవర్తిస్తున్నారు. హఠాత్తుగా అంతవరకూ మౌనంగావున్న ఆడకుక్క భర్త అయినా ఒకటే, కొడుకైనా ఒకటే అన్నట్లుగా వాటిని తరిమికొట్టి అన్నం తిని గర్వంగా నడచి వెళ్ళిపోయింది. దాన్ని చూసిన పావని పెదాలపై ఓ దరహాసరేఖ కదలాడింది. నెమ్మదిగా ఇంటినుంచి స్వేచ్ఛగా బయట పడింది. బానిసత్వంలో త్రాగే పాయసం కన్నా, స్వేచ్ఛగా త్రాగే గంజి మేలు' అనే సూక్తిని తలచుకొంటూ ముందుకడుగు వేసింది పావని. పంజరంలో నుంచి బయటపడిన రామచిలుకలా స్వేచ్ఛావాయువులు పీల్చుకొంది. ఆమెను చూచి సమస్త పురుష ప్రపంచం సిగ్గుతో తల దించుకొంది.

"కథాంజలి" దీపావళి సంచికకు మా శుభాకాంక్షలు !

కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లు సిల్కు జంకాళాలు. నూలు జంకాళాలు, హాలు జంకాళాలు, డైనింగ్‌హాలు జంకాళాలు ప్రసిద్ది చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగానున్నవారు మంచి లాభము పొందుచున్నారు.

ఎల్. ఐ. సి. ఏజంటు, రిటైరయిన గవర్నమెంటు పనివారి నుంచి, వారు మంచి లాభం పొందుటకు ధరఖాస్తులు కోరబడుచున్నాము.

1958 లో స్థాపించిన రజతోత్సవం జరుపుకొన్న సంస్థ.

—: తయారించువారు :—

Phone: 2069

**J. P. M. Textiles**

Post Box No. 60. BHAVANI - 638 301.

# పగిలిన అద్దం!!



రచయిత్రి :
శ్రీమతి పొన్నగంటి పార్వతి

ఏమిటి? తన పరిస్థితి...ఇది నిజమా! నమ్మలేకుండా వుంది. అసలు ఇది ఎలా సంభవం? డాక్టర్ చెప్పిన మాట వింటూనే కొయ్యబారిపోయింది శాలిని.

ఎలా వచ్చిందో...ఇంటికి. ఒక్కసారిగా శరీరం కృంగిపోయినట్లయి మనశ్శాంతి కరువయిపోయింది.

కొద్దిరోజుల క్రితం జరిగిన సంఘటన గిర్రున తిరిగింది. ఆ రోజు ఉదయం హాస్పటల్‌లో ఊపిరి సలపని పనులతో సతమతమవుతుంటే ... డాక్టర్ దగ్గరనుండి పిలుపు వచ్చింది.

'నర్స్! ఈమెకు యూరిన్...మూత్ర వరీక్షలు పరిక్షలు జరిపించాలి. ఆ ఏర్పాట్లు చూడు...' అన్నారు డాక్టర్.

అలాగేనంటూ...ఆమెను తీసుకొని వెళుతుండగా ఎలా గ్రుచ్చుకొందో గాజుపెంకు గ్రుచ్చుకొని పాదానికి గాయం రక్తం చిమ్మింది. అయినా దానికి లెక్క చేయకుండా ముందామెకు పరీక్షలు జరిపించింది. ఆ సంఘటన ఆ రోజే మరిచిపోయింది.

O O O

ఈ రోజు ఆవిడకు ఎయిడ్స్ అని రిపోర్ట్ చేరింది.

ఒక్కసారిగా కంగారుగా డాక్టరుని కలుసుకుంది. 'ఆ రోజు...నాకు చిన్న గాయమై రక్తం స్రవించింది సార్... నా కేమీ పర్వాలేదు కదా...' ఆతృతగా అడిగింది.

'ముందు డ్రెస్సింగ్ చేయించుకోవడం తెలియదా! ఎందుకైనా మంచిది, నీ పరీక్షలన్నీ పూర్తయి...రిపోర్ట్ వచ్చేదాకా లీవ్ తీసుకో...' అన్నారు డాక్టర్.

అవినాష్‌కి నేనంటే చాలా ప్రేమ! ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్యని ఆ మాత్రం అర్థం చేసుకోలేడా...! తీయని అతని సాంగత్యంలో ఈ జీవితం ఇలా గడిచిపోతే బాగుండును. ఎన్నోసార్లు చెప్పాడు నర్సు ఉద్యోగం మానేయమని. అయినా, ఏదో విధంగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పెళ్ళికాకముందు నర్స్ ట్రైనింగ్‌కి వెళ్ళింది. పెళ్ళిఅయిన తరువాత అనుకోకుండా వచ్చిన ఈ అవకాశాన్ని వదులుకోలేక అవినాష్‌ని ఒప్పించి ఈ హాస్పటల్‌లో చేరింది.

కాని...[illegible] ఎందుకు నన్నిలా పరీక్షిస్తుంది? ఇది ఎంత భయంకరమయిన వ్యాధో తెలుసు. ఇంతవరకు ఎయిడ్స్ నిరోధక వాక్సిన్ అంటూ ఏదీలేదు. రోగం నయం అయ్యే